ఆడబిడ్డల పండుగ బతుకమ్మపై కాంగ్రెస్ సర్కార్ చిన్నచూపు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జంగారెడ్డి

మోటకొండూర్, అక్టోబర్ 5 : తెలంగాణ రాష్ట్ర అస్తిత్వానికి నిదర్శనం, ఆడబిడ్డలు మెచ్చే బతుకమ్మ పండుగపై కాంగ్రెస్ సర్కార్ చిన్నచూపు చూపిస్తుందని, మహిళలను మోసం చేస్తే పుట్టగతులు ఉండవని ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ అనంతుల జంగారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బతుకమ్మ సంబురాల కోసం ప్రత్యేక నిధులు కేటాయించకపోవడంతోపాటు బతుకమ్మ చీరెలు ఇవ్వకపోవడం ఆడపడుచులను అవమానించడమేనన్నారు. ఆడబిడ్డల పండుగంటే సీఎం రేవంత్‌రెడ్డికి ఎందుకింత చులకన అని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో బతుకమ్మ సంబురాలను అట్టహాసంగా జరుపుకొనేందుకు నిధులు కేటాయించి ఏర్పాట్లను సైతం చేశారని గుర్తు చేశారు. సమావేశంలో బీఆర్ఎస్‌వై నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జివిలికపల్లి వెంకటేశ్, సోషల్ మీడియా కన్వీనర్ గంధమల్ల మధు, నాయకులు మహేశ్, మధు పాల్గొన్నారు.

పామాయిల్ తోటల పరిశీలన

జటంగిబావిలో పామాయిల్ తోటను పరిశీలిస్తున్న ఏఓ కీర్తి

మోత్కూరు, అక్టోబర్ 5 : మండలంలోని జటంగిబావి గ్రామంలో సాగు చేసిన పామాయిల్ తోటలను ఏఓ వి.కీర్తి శనివారం పరిశీలించారు. అంతర పంటల సాగుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆయిల్ ఫామ్ క్షేత్రాధికారి బి.మమత, ఏఈఓ అశోక్ కుమార్ పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి

- డీఎంహెచ్ఓ కోటాచలం


రాజీవ్‌నగర్ పీహెచ్‌సీలో రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్ఓ కోటాచలం

సూర్యాపేట, అక్టోబర్ 5 : వైద్య, ఆరోగ్య సిబ్బంది సమయపాలన పాటించకుంటే చర్యలు తప్పవని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటాచలం హెచ్చరించారు. జిల్లా కేంద్రంలోని రాజీవ్‌నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. వ్యాధి నిరోధక టీకాలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. పీహెచ్‌సీకి వచ్చే రోగుల వివరాలను రోజువారీగా నమోదు చేయాలన్నారు. అనంతరం రోగులతో మాట్లాడి వైద్య సేవల గురించి తెలుసుకున్నారు.

తాళం వేసిన ఇండ్లే టార్గెట్

- అంతర్ జిల్లా దొంగల అరెస్టు
- 10 తులాల బంగారం, 75 తులాల వెండి, 4సెల్‌ఫోన్లు, ఆటో, 2బైక్‌లు స్వాధీనం

నిందితుల వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ రవి

సూర్యాపేట రూరల్, అక్టోబర్ 5 : తాళం వేసిన ఇండ్లను లక్ష్యంగా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా దొంగల ముఠాను రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. రూరల్ సర్కిల్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో డీఎస్పీ రవి వివరాలు వెల్లడించారు. మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మునగలవీడు గ్రామానికి చెందిన దాసర మురళి, దాసరి జంపయ్య, మాదగోని సుమన్, రాజులకొత్తపల్లి గ్రామానికి చెందిన అంగడి సురేశ్ ముఠాగా ఏర్పడ్డారు. ఈ నేపథ్యంలో సూర్యాపేట పట్టణంలోని జనగాం క్రాస్ రోడ్డులో దొంగతనం చేసేందుకు పథకం వేసుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వారిని పట్టుకొని విచారించగా ఇప్పటి వరకు వివిధ జిల్లాల్లో 13 ఇండ్లలో దొంగతనాలు చేసినట్లు అంగీకరించారు. ఏ-1 దాసరి మురళిపై పీడీయాక్ట్ కేసు నమోదు కాగా చర్లపల్లి జైలులో 15నెలలు శిక్ష అనుభవించినట్లు తెలిపారు. నిందితుల నుంచి 10తులాల బంగారం, 75 తులాలు వెండి, 4సెల్‌ఫోన్లు, 1ఆటో, 2 బైక్‌లు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. నేర పరిశోధన చేసిన రూరల్ సీఐ సురేందర్‌రెడ్డి, ఎస్ఐ బాలూనాయక్, సిబ్బందిని డీఎస్పీ అభినందించారు. సమావేశంలో ఏఎస్ఐ వెంకన్న, సిబ్బంది ఇరుగు బాబు, అస్గర్‌అలి, యాదగిరి, సుదర్శన్, శ్రీరాములు, ఉమామహేశ్, వేణు, రమేశ్, వీరస్వామి, రవి పాల్గొన్నారు.

సారా స్థావరాలపై దాడులు

గరిడేపల్లి మండలం రేగుల తండాలో ఎక్సైజ్ దాడులు

హుజూర్‌నగర్/గరిడేపల్లి, అక్టోబర్ 5 : పోలీస్, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో శనివారం సారా స్థావరాలపై దాడులు జరిపారు. చింతలపాలెం మండలం ఎర్రకుంట తండాకు చెందిన భూక్యా వీరా ఇంటి నుంచి 10లీటర్ల సారా, 150 లీటర్ల బెల్లం పానకం, మేళ్లచెర్వు మండలంలోని పలు తండాల్లో 250లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. గరిడేపల్లి మండలం రేగుల తండాకు చెందిన కాంతమ్మ, తేజావత్ వెంకటమ్మ ఇంటి నుంచి 8లీటర్ల సారా, 400 లీటర్ల పానకం, పాలకవీడు మండలం కొత్త తండాకు చెందిన గుగులోతు బుజ్జి వద్ద నుంచి 5.5 లీటర్ల సారా, నేరేడుచర్ల మండలం బూర్గుల తండాకు చెందిన మాలోతు లక్ష్మి వద్ద నుంచి 2లీటర్ల సారాను స్వాధీనం చ ఏసుకొని అందరిపై కేసు నమోదు చేసినట్లు సీఐ నాగార్జునరెడ్డి తెలిపారు. ఈ దాడుల్లో సివిల్ ఎస్ఐలు నరేశ్, అంతిరెడ్డి, రవీందర్, లక్ష్మి నరసింహ, ఎక్సైజ్ ఎస్ఐలు దివ్య, వెన్నెల, జగన్మోహన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073. NT-331783-All

WANTED PLOTS

★హైదరాబాద్, హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేరా, సింగరేణికాలనీలో ప్లాట్లు కొనబడును. No Broakers. 9553973999 / 6303049720. NT-336725-All

PLOT FOR SALE

★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 6304222202. NT-338782

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్గొండ.

నల్గొండ : 9182777626 | నల్గొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | మిర్యాలగూడ : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777636 | తొలుపులి : 9182777638

అన్నపూర్ణాదేవి అవతారంలో దుర్గామాత

ఆత్మకూరు(ఎం) దుర్గామాత విగ్రహం వద్ద కుంకుమార్చనలో పాల్గొన్న మహిళా భక్తులు

భువనగిరి అర్బన్, అక్టోబర్ 5 : దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తా, సాయిబాబా దేవాలయం ఆవరణ, మీనానగర్‌లో ఏర్పాటు చేసిన మండపాల వద్ద శనివారం భక్తులు పూజలు చేశారు. మూడో రోజు అమ్మవారు అన్నపూర్ణాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవ కమిటీ సభ్యులు అమ్మవారికి పూజలు నిర్వహించి ప్రసాద వితరణ చేపట్టారు.

చౌటుప్పల్ : పట్టణంలో భవానీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమ్మవారి సన్నిధిలో శనివారం డాక్టర్ శ్వేత ప్రియాంక, సుధీర్ దంపతులు అన్నదానం చేశారు. అంతకుముందు అమ్మవారి మండపం వద్ద పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్, నాయకులు రమేశ్‌గౌడ్, రాజేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

భువనగిరి కలెక్టరేట్ : మండలంలోని బీఎన్ తిమ్మాపురం గ్రామంలో అమ్మవారు అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చారు. దుర్గామాత మండపం వద్ద నిర్వాహకులు అన్నదానం చేశారు.

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలోని రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం వద్ద మహిళా భక్తులు కుంకుమార్చన నిర్వహించారు. గ్రామంలోని భక్తులు పూజలు చేశారు.

భూదాన్ పోచంపల్లి : పట్టణంలోని మద్దెలమ్మ దేవి ఆలయం వద్ద లక్ష పుష్పార్చన నిర్వహించారు. అన్నపూర్ణ అవతారంలో దుర్గాదేవి భక్తులకు దర్శనమిచ్చారు. అయ్యప్ప ఆలయం దుర్గాదేవి మండపం వద్ద బొబ్బల జైపాల్‌రెడ్డి, పావని దంపతులు మహా అన్నదానం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి, బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యనారాయణ, మద్దెలమ్మ ఆలయ కమిటీ చైర్మన్ సురపల్లి రాము, ప్రతినిధులు పాల్గొన్నారు.

రాజాపేట : రఘునాథపురంలో అన్నదానం చేస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

రఘునాథపురంలో అన్నదానం

రాజాపేట : మండలంలోని రఘునాథపురం గ్రామ శివాలయంలో నెలకొల్పిన దుర్గామాత మండపం వద్ద లోక కృష్ణబాయి, నారాయణ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు దేవికాపాండు ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నపూర్ణాదేవి అవతారంలో ఉన్న దుర్గామాతకు భక్తులు పూజలు చేశారు.

కేంద్రం నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలి : సీపీఐ

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటేశ్

ఆలేరు టౌన్, అక్టోబర్ 5 : నిత్యావసర సరుకుల ధరలను తగ్గించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేశ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆలేరులోని సీపీఐ కార్యాలయంలో శనివారం జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిత్యావసర సరుకుల ధరలు పెరుగడంతో పేద, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. నూనె, పప్పులు, ఉల్లి, కూరగాయల ధరలు విపరీతంగా పెంచడంతో సామాన్యులు పండుగ పూట పస్తులుండే పరిస్థితి దాపురించిందని పేర్కొన్నారు. ధరలను తగ్గించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆదివారం ఆలేరు బస్టాండ్ వద్ద నిరసన చేపడుతామన్నారు. సమావేశంలో చౌడబోయిన పరశురాములు, కనకయ్య, రవి, ప్రవీణ్, స్వామి, ఆంజనేయులు పాల్గొన్నారు.

రోడ్డుపై గుంతలు పూడ్చాలని తాసీల్దార్‌కు వినతి

రామన్నపేట, అక్టోబర్ 5 : మండల కేంద్రంలోని అమ్మనబోలు రోడ్డులో ఏర్పడిన గుంతలు పూడ్చాలని తాసీల్దార్ లాల్‌బహదూర్‌కు కాలనీవాసులు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రామన్నపేట – దుబ్బాక రోడ్డులో గుంతల వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పెద్ద మసీదు ముందు భాగంలో కొద్ది నెలల క్రితం డ్రైనేజీ తెరిచి మరమ్మతు పనులు చేయకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. వెంటనే మరమ్మతులు చేయించాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సుర్వి హరిబాబు, వీరేశ్, హరికృష్ణ, నర్సింహ, అంజయ్య, సంతోష్ ఉన్నారు.

సీపీఎం కూరెళ్ల గ్రామ శాఖ కార్యదర్శిగా యాదయ్య

ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 5 : మండలంలోని కూరెళ్లలో శనివారం జరిగిన సీపీఎం గ్రామ శాఖ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ శాఖ కార్యదర్శిగా తుమ్మలగూడెం యాదయ్య, సహాయ కార్యదర్శిగా జక్కుల రమేశ్‌తో పాటు సభ్యులను ఎన్నుకున్నారు. సమావేశంలో సీపీఎం జిల్లా నాయకుడు కల్లూరి మల్లేశం, మండల కార్యదర్శి వేముల భిక్షం, ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు ముత్యాలు, నాయకులు రాములు, ఐలయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

సీపీఐ సీనియర్ నాయకుడు భద్రప్ప మృతి

రాజాపేట, అక్టోబర్ 5 : మండలంలోని నెమిలె గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు సుంకరి భద్రప్ప శనివారం అనారోగ్యంతో మృతిచెందాడు. సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు భద్రప్ప మృతదేహంపై పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. నివాళి అర్పించిన వారిలో సీపీఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం, కల్లెపల్లి మహేందర్, వేదాటి శ్రీదేవి, రామస్వామి, నర్సింహులు ఉన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని యువకుడు దుర్మరణం

ఆలేరు టౌన్, అక్టోబర్ 5 : ఆలేరు బైపాస్ వద్ద ఆర్టీసీ బస్సు ఢీకొని యువకుడు మృతిచెందాడు. పోలీసుల వివరాల ప్రకారం.. రాజాపేట మండలం సోమారం గ్రామానికి చెందిన తమ్మడి హరిగణేశ్ (30) శనివారం ఉదయం తన బైక్‌పై హైదరాబాద్‌కు బయల్దేరాడు. ఈ క్రమంలో ఆలేరు నుంచి బైపాస్ దాటుతుండగా హైదరాబాద్ నుంచి వరంగల్ వైపు వెళ్తున్న ఆర్టీసీ వరంగల్-1 డిపోకు చెందిన గరుడ బస్సు ఢీకొట్టింది. దాంతో హరిగణేశ్ రోడ్డుపై పడడంతో తీవ్రగాయాలయ్యాయి. ఆలేరు ప్రభుత్వ దవాఖానకు తరలించగా.. చికిత్స పొందుతూ మృతిచెందాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కె.రజనీకర్ తెలిపారు.

కారు డోరు తగిలి వృద్ధుడు మృతి

చౌటుప్పల్ రూరల్, అక్టోబర్ 5 : మండలంలోని లింగోజిగూడెం గ్రామం వద్ద ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వృద్ధుడు కారు డోరు తగిలి మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పంతంగి గ్రామానికి చెందిన తుర్కపల్లి శంకరయ్య (65) శనివారం సాయంత్రం చౌటుప్పల్ నుంచి స్వగ్రామానికి యాక్టివాపై వెళ్తుండగా లింగోజిగూడెం వద్ద జాతీయ రహదారి పక్కన ఆగిఉన్న కారు కుడి వైపు డోరు ఆకస్మికంగా తీయడంతో శంకరయ్యకు తగిలి రోడ్డుపై పడ్డాడు. దాంతో తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని సీఐ మన్మథకుమార్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఫిట్స్‌తో వ్యక్తి ..

రామన్నపేట, అక్టోబర్ 5 : మండలంలోని వెల్లంకి గ్రామంలో ఫిట్స్‌తో వ్యక్తి మృతిచెందాడు. పోలీసుల వివరాల ప్రకారం.. వెల్లంకి గ్రామానికి చెందిన మేకల నరేశ్(38) చేనేత కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఐదు రోజులుగా అనారోగ్యంతో ఉన్న ఆయన.. చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడి వద్ద చికిత్స పొందుతున్నాడు. శనివారం ఫిట్స్ వచ్చి నోటి నుంచి నురుగ రావడంతో గమనించిన ఆయన కుమార్తె చుట్టుపక్కల వారికి చెప్పడంతో రామన్నపేట ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లారు. పరిస్థితి విషమించడంతో నార్కట్‌పల్లి కామినేని దవాఖానకు తరలించారు. పరీక్షించిన అక్కడి వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. నరేశ్ భార్య అరుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మల్లయ్య తెలిపారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబురాలు

వలిగొండ : శ్రీవేంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు

యాదగిరిగుట్ట, అక్టోబర్ 5 : పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా పలు ప్రభుత్వ కార్యాలయాల్లో శనివారం బతుకమ్మ సంబురాలు జరుపుకొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చారు. కళాశాల ప్రాంగణంలో బతుకమ్మలను ఉంచి విద్యార్థినులు, మహిళా అధ్యాపకులు పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మంజుల బతుకమ్మ గొప్పతనాన్ని వివరించారు. పూలనే దేవతగా పూజించే మన తెలంగాణ సంప్రదాయం గొప్పదని కొనియాడారు. ఎన్ఎస్ఎస్ అధికారి పి.రాంబాబు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ

వలిగొండ : మండల కేంద్రంలోని శ్రీవేంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం బతుకమ్మ వేడుకలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో గౌరీదేవిని కొలిచారు. అనంతరం చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్ కుమార్, ఉపాధ్యాయులు స్వప్న, మృదుల, లలిత, విజయలక్ష్మి, సుకన్య, జెరీనా, విద్యార్థినులు పాల్గొన్నారు.చౌటుప్పల్ : పట్టణంలోని శ్రీగాయత్రి విద్యాసంస్థలో బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. విద్యార్థులు బతుకమ్మలు తయారు చేసి ఆడిపాడారు. కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ బండారు మయూర్‌రెడ్డి, కరస్పాండెంట్ బీమిడి సుభాశ్ రెడ్డి, అధ్యాపకులు సీహెచ్ ఆంజనేయులు, దయాకర్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు

యాదగిరిగుట్ట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మలతో విద్యార్థినులు

పిల్లలమర్రి శివాలయాల్లో జిల్లా జడ్జిల పూజలు


పిల్లలమర్రి ఎరుకేశ్వరాలయంలో జిల్లా జడ్జిలు

సూర్యాపేట రూరల్/అర్వపల్లి, అక్టోబర్ 5 : పట్టణ పరిధిలోని పిల్లలమర్రి గ్రామంలో చారిత్రాత్మక శివాలయాలను జిల్లా జడ్జిలు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేసి, ఎరుకేశ్వరాలయంలో ఏర్పాటు చేసిన కనకదుర్గ అమ్మవారి విగ్రహాన్ని దర్శించుకున్నారు. వారిలో జిల్లా జడ్జి గోవర్ధన్‌రెడ్డి, సబ్ జడ్జి శ్రీవాణి, పీడీఎం కోర్టు జడ్జి కె.సురేశ్, ఏడీఎం జె. ప్రశాంతి, కోదాడ జేఎఫ్‌సీఎం జడ్జి భవ్య, జేఈఎఫ్‌సిఎం మారుతీ ప్రసాద్, హుజూర్‌నగర్ కోర్టు సబ్ జడ్జి శ్యామ్‌కుమార్, తుంగతుర్తి జేఎఫ్‌సీఎం జడ్జి ఫర్హీన్ కౌసర్, పోర్టు పోలియో జడ్జి టి.మాధవిదేవి తదితరులు ఉన్నారు. అనంతరం అర్వపల్లి మండలంలోని యోగనంద లక్ష్మీనరసింహాస్వామి, సూర్య దేవాలయంలో జిల్లా జడ్జిలు ప్రత్యేక పూజలు చేశారు.

ప్రజలు మిషన్ భగీరథ నీటినే తాగాలి : ఎస్ఈ కృష్ణయ్య

మంచినీటి సరఫరా సహాయకులకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎస్ఈ కృష్ణయ్య

మోత్కూరు, అక్టోబర్ 5 : ప్రభుత్వం గ్రామాలకు సరఫరా చేస్తున్న మిషన్ భగీరథ నీటినే తాగాలని గ్రామీణ మంచినీటి సరఫరా ఎస్ఈ వై.కృష్ణయ్య ప్రజలకు సూచించారు. మోత్కూరు, అడ్డగూడూరు మండలాల్లోని గ్రామాల మంచినీటి క్షేత్ర సహాయకుల శిక్షణ శనివారం ముగిసింది. ఈ సందర్భంగా వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేసి మాట్లాడారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ల కన్నా, ప్యూరీఫైడ్ బాటిళ్ల కన్నా భగీరథ నీరు స్వచ్ఛమైందన్నారు. భగీరథ నీటిని తాగిన వారికి కీళ్ల నొప్పులు, ఒళ్లు నొప్పులు రావని తెలిపారు.

కార్యక్రమంలో ఈఈ కరుణాకర్, ఎంపీడీఓ నిరంజన్‌వలీ, ఏఈ అనూష, టీఓటీ రాజన్న పాల్గొన్నారు.

పరమశివుడి ప్రతిరూపమే శివలింగం

- సిద్ధగురువు రమణానందమహర్షి

శ్రీచక్రానికి అభిషేకం చేస్తున్న సిద్ధగురువు రమణానందమహర్షి

భువనగిరి కలెక్టరేట్, అక్టోబర్ 5 : పరమశివుడి ప్రతిరూపమే శివలింగమని సిద్ధగురువు రమణానంద మహర్షి భక్తులకు ఉపదేశించారు. మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ సమీపంలోని శివశక్తి అనుగ్రహ మహాపీఠం రమణేశ్వరంలో చేపడుతున్న శ్రీచక్ర ప్రతిష్ఠా మహోత్సవంలో భాగంగా శనివారం ఆదివాసాలు, ద్రవ్య సమర్పణ, యంత్ర ప్రతిష్ఠ తదితర కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివస్వరూపం సృష్టికి మూలమన్నారు. నిత్యం దైవారాధన చేస్తే శుభ ఫలితాలు అనుకూలిస్తాయని పేర్కొన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ, అన్నదానం చేశారు.

సుప్రీంకోర్టు తీర్పుపై జర్నలిస్టుల హర్షం

భువనగిరి అర్బన్, అక్టోబర్ 5 : జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టడం ప్రభుత్వం మానుకోవాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై టీజేయూ జిల్లా అధ్యక్షుడు షానూర్‌బాబా హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ జర్నలిస్టుల తరపున తీర్పు ఇచ్చిన న్యాయమూర్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పట్టణంలోని రహదారి బంగ్లాలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జర్నలిస్టు అభిషేక్ ఉపాధ్యాయ్‌పై యూపీ పోలీసులు నమోదు చేసిన కేసును పరిశీలిస్తూ సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసిందన్నారు. విమర్శించడం, ప్రశ్నించడం జర్నలిస్టు తన వృత్తిలో భాగమని, అంతమాత్రాన వారిపై కేసులు పెట్టడం తప్పు అని పేర్కొంటూ సమాజంలో ఫోర్త్ ఎస్టేట్‌గా పిలవబడుతున్న జర్నలిజానికి అండగా నిలిచిన అత్యున్నత న్యాయస్థానం న్యాయమూర్తులకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మహ్మద్ ఖాజాఫియొద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, ఉపాధ్యక్షుడు షేక్ రషీద్, సభ్యులు పాల్గొన్నారు.

గోదావరి జలాలతో టేకులసోమారం చెరువు నింపాలి : సీపీఎం

వలిగొండ, అక్టోబర్ 5 : మండలంలోని టేకులసోమారం చెరువును గోదావరి జలాలతో నింపి రైతులకు సాగునీరందించాలని సీపీఎం మండల కార్యదర్శి సిర్వంగి స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టేకులసోమారంలో శనివారం నిర్వహించిన సీపీఎం గ్రామ మహాసభలో ఆయన మాట్లాడారు. బస్వాపురం ప్రాజెక్టుకు అనుబంధంగా ఉన్న కాళేశ్వరం కాల్వకు టేకులసోమారం గ్రామ సమీపంలో తూము ఏర్పాటు చేసి గోదావరి జలాలతో చెరువును నింపాలని కోరారు. సీపీఎం నాయకులు చీర్క శ్రీశైలంరెడ్డి, రేఖల లక్ష్మీనారాయణ, నర్సిరెడ్డి, నగేశ్, శంకర్, గోపాల్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజాఫ్రంట్ ఆవిర్భావ సదస్సును జయప్రదం చేయాలి

వలిగొండ, అక్టోబర్ 5 : ఈ నెల 9న హైదరాబాద్‌లో నిర్వహించనున్న తెలంగాణ ప్రజాఫ్రంట్ ఆవిర్భావ సదస్సును జయప్రదం చేయాలని జిల్లా కన్వీనర్ కావలి యాదయ్య, మండల కన్వీనర్ రాపోలు పవన్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం తెలంగాణ ప్రజాఫ్రంట్ 15వ ఆవిర్భావ సదస్సు కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజా ఉద్యమాల ద్వారా ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నామని, వాటితోనే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. కార్యక్రమంలో గొల్ల స్వామి, చలిగంజి భిక్షపతి, పలెర్ల లక్ష్మయ్య, బీరప్ప పాల్గొన్నారు.

దొంగతనాల నివారణపై పోలీసుల అవగాహన

మోత్కూరులో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ నాగరాజు

మోత్కూరు, అక్టోబర్ 5 : మున్సిపాలిటీ, పరిసర గ్రామాల ప్రజలు దసరా పండుగకు బంధువుల ఇండ్లకు వెళ్తే ఇంట్లో బంగారం, వెండి, నగదు పెట్టుకోవద్దని ఎస్ఐ డి.నాగరాజు సూచించారు. మున్సిపాలి